


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :54 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 26 బుధవారం నవంబర్ 2025



## ముఖ్యమంత్రికి 'షాడో లీడర్'గా

# వేం నరేందర్ రెడ్డి

### - రాష్ట్ర పాలనలో తనదైన ముద్ర



అక్షరవిజేత, ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్, హైద్రాబాద్:
తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వేం నరేందర్ రెడ్డి పేరు ఇప్పుడు కీలకంగా మారుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మకస్తుడిగా ఆయన రాష్ట్ర పాలనా వ్యవహారాల్లో తనదైన ముద్ర వేసుకుంటున్నారు. కేవలం ముఖ్యమంత్రికి సలహాదారుగా మాత్రమే కాకుండా, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఆయన పాత్ర ప్రత్యేకంగా చర్చనీయాంశమవుతోంది.
పాలనలో కీలక బాధ్యత ముఖ్యమంత్రి వ్యవహారాల ప్రధాన సలహాదారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే, వేం నరేందర్ రెడ్డిని ముఖ్యమంత్రి (ప్రజా వ్యవహారాల) ప్రధాన సలహాదారుగా నియమించడం జరిగింది. ఈ పదవికి క్యాబినెట్ హోదా కట్టబెట్టడం ఆయన ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

2

## అయోధ్య రామ మందిరంపై

# కాషాయ పతాకం..

**ప్రధాని మోదీ, భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణం**

-అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం ఆవిష్కరణ
-ప్రధాని మోదీ, మోహన్ భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణ ఉత్సవం
-పారాచ్యూట్ నిపుణుడిచే ప్రత్యేకంగా తయారైన 22 అడుగుల జెండా
-మందిర నిర్మాణ పూర్తికి గుర్తుగా ఈ కార్యక్రమం
-రామ దర్బార్, సప్త మందిరాల్లో ప్రధాని ప్రత్యేక పూజలు




2

## కనుమరుగవుతున్న

# గులాబీ వాసన






### - బీఆర్ఎస్ పార్టీకి పరీక్షా సమయం

అక్షరవిజేత ఎడిటర్ డా బి అనిల్ కుమార్, హైద్రాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ స్ఫూర్తితో ఉద్భవించి, దశాబ్ద కాలం పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను శాసించిన భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన దశను ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోవడం, వరుసగా ఎదురవుతున్న ఎన్నికల పరాజయాలు, ముఖ్యంగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోవడం... ఇవన్నీ పార్టీ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

**వరుస పరాజయాల ప్రభావం**


2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజారిటీని కోల్పోయి 39 సీట్లకే పరిమితమైంది.

2

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు..

### ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

-పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం
-సభ సజావుగా సాగేందుకు కేంద్రం కసరత్తు
-ఓటర్ల జాబితా సవరణ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు



2

## జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

-ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
-మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
-కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
-ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
-పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
-తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



2



### తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు

# నోటిఫికేషన్..

**మూడు విడతల్లో పోలింగ్**

-వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
-నేటి నుంచి అమల్లోకి ఎన్నికల నియమావళి
-డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్

2

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సాయంత్రం మీడియా సమావేశంలో ఎన్నికల వివరాలను వెల్లడించారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైనందున తక్షణమే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రికి 'షాడో లీడర్'గా వేం నరేందర్ రెడ్డి

కీలకమైన పర్యవేక్షణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించే అంశాలు, ప్రణాళికలు, ప్రభుత్వ కార్యక్రమాలను పర్యవేక్షించడంలో, అమలు చేయించడంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు. పార్టీ–ప్రభుత్వం సమన్వయం పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకుడిగా, పీసీసీలో కీలక బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉండటంతో, ప్రభుత్వానికి, పార్టీ శ్రేణులకు మధ్య సమన్వయాన్ని ఏర్పరచడంలో ఆయన ముఖ్య భూమిక పోషిస్తున్నారు.

**ప్రజా సమస్యలపై దృష్టి**

వివిధ జిల్లాల్లో జరిగే 'ప్రజాపాలన ప్రగతిబాట' వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పనితీరును, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సమాచారాన్ని నేరుగా సీఎంకు చేరవేయడంలో ఆయన పాత్ర ముఖ్యమైనది. రేవంత్ రెడ్డికి 'ఆత్మబంధువు' నరేందర్ రెడ్డిని రాజకీయ వర్గాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'షాడో లీడర్' లేదా 'ఆత్మబంధువు'గా అభివర్ణిస్తున్నాయి. సుమారు 16 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ లో యువనేతలుగా ఉన్నప్పటి నుంచి, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరే వరకు వారి మధ్య స్నేహబంధం కొనసాగుతోంది. కష్టకాలంలో అండగా రేవంత్ రెడ్డి ఎదుర్కొన్న అనేక రాజకీయ ఒడిదుడుకులలో నరేందర్ రెడ్డి ఆయన వెన్నంటే ఉన్నారు.

**టీపీసీసీలో సమన్వయకర్త:**

రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో, పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల వ్యూహాలు, ముఖ్యమంత్రి పర్యటనలను పర్యవేక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

ప్రభుత్వ విధానాల ప్రచారం

సంక్షేమ పథకాలు, ప్రభుత్వ హామీల అమలు తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో నరేందర్ రెడ్డి ముందున్నారు. గత పాలకుల విధానాలను విమర్శిస్తూనే, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సాయాన్ని, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు వంటి అంశాలను ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వానికి, జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం కూడా ఆయన ప్రజలతో, మీడియా వర్గాలతో మంచి సంబంధాలను కొనసాగించేందుకు ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తుంది.

మాజీ ఎమ్మెల్యేగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వేం నరేందర్ రెడ్డి.. ప్రస్తుతం ముఖ్యమంత్రికి ప్రధాన సలహాదారుగా రాష్ట్ర పాలనా యంత్రాంగంలో ముఖ్యమైన వ్యక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని పొంది, తెర వెనుక నుండి పాలనా వ్యవహారాలను చక్కదిద్దుతూ, ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లే ప్రయత్నంలో ఆయన తనదైన శైలిలో ముద్ర వేసుకుంటున్నారు.

# కనుమరుగవుతున్న గులాబీ వాసన

దీంతో అధికారాన్ని కాంగ్రెస్ పార్టీకి అప్పగించాల్సి వచ్చింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం తో జాతీయ రాజకీయాలపై దృష్టి సారించిన బిఆర్ఎస్, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. గతంలో ఉన్న 9 లోక్‌సభ స్థానాలను కూడా కోల్పోవడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశను నింపింది.

**ఉప-ఎన్నికల్లో ఎదురుదెబ్బ**

ఇటీవల జరిగిన ఉప-ఎన్నికల్లో కూడా పార్టీకి పరాజయాలు తప్పలేదు. ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో తమకు బలమైన పట్టు ఉందని భావించిన జూబ్లీహిల్స్ వంటి స్థానంలో ఓటమి చెందడం పార్టీ పట్టు సడలుతోందనడానికి నిదర్శనం.

నాయకత్వం, సంస్థాగత సమస్యలు

పార్టీ మాజీ అధినేత కె. చంద్రశేఖర రావు కేసీఆర్ క్రియాశీలకత తగ్గడం, సంస్థాగత నిర్మాణంలో బలహీనతలు బిఆర్ఎస్ పాలిట శాపంగా మారాయి.

**సంస్థాగత నిర్మాణం లేమి**

రాష్ట్ర స్థాయిలో కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసే పటిష్టమైన సంస్థాగత వ్యవస్థ లోపించడం బిఆర్ఎస్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య.

నాయకుల వలసలలు ముక్యంగా అధికారం కోల్పోయిన తర్వాత, ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల పరాజయం అనంతరం అనేక మంది ద్వితీయ శ్రేణి నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీలలోకి, ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీలలోకి వలస పోతున్నారు. ఇది పార్టీకి మరింత ఇబ్బందికరంగా మారింది.

**కుటుంబ రాజకీయాలపై విమర్శలు**

పార్టీలోని కొందరిపై ఉన్న అవినీతి ఆరోపణలు, కుటుంబ రాజకీయాలపై పెరుగుతున్న విమర్శలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీశాయి. మున్ముందు ఏం జరగబోతోంది అసలు బిఆర్ఎస్ పార్టీ తిరిగి పుంజుకోవాలంటే, తక్షణమే సంస్థాగత ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు నాయకత్వంలో పార్టీని పునరుత్తేజితం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నా, అవి ఎంతమేర ఫలిస్తాయనేది చూడాలి.

స్థానిక ఎన్నికలు కీలకంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వంటి స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పనితీరు భవిష్యత్తును నిర్దేశిస్తుంది. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తేనే కార్యకర్తల్లో తిరిగి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

**ప్రధాన ప్రతిపక్ష పాత్ర కోసం పోరాటం:**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొంటూ, తెలంగాణ ప్రజల సమస్యలపై పోరాటం చేయడంలో బిఆర్ఎస్ క్రియాశీలకంగా వ్యవహరించగలిగితేనే రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా తన స్థానాన్ని నిలబెట్టుకోగలుగుతుంది. లేదంటే, ఆ స్థానాన్ని బీజేపీ సులభంగా ఆక్రమించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బిఆర్ఎస్ పార్టీ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక అనిశ్చితిలో ఉంది. నేటి సంక్షోభం నుంచి పార్టీ ఏ విధంగా బయటపడుతుంది, మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఏ వ్యూహాలను అనుసరిస్తుంది అనే అంశంపైనే దాని మనుగడ ఆధారపడి ఉంది

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

హైదరాబాద్,నవంబర్25(ఆర్ఎన్ఎ): జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది. కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం

కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

# పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

కందుకూరు,

26 వ పొగాకు వేలం కేంద్రం వారు బోర్డులో పొగాకు పంట నియంత్రణ పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 26 వ పొగాకు బోర్డ్ వేలం నిర్వహణ అధికారి వి. శివకుమార్ ది గ్రేట్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా వాతావరణ పరిస్థితులు ఉన్నాయి కారణంగా పొగాకు పండించే బ్రిజిల్, చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరం పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియచేశారు. అందువల్ల రైతులు ఎవ్వరూ అధిక ధరలకు బ్యారన్ లను, పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దని తెలియజేశారు ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చునని

మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుందని



తెలియచేశారు. పొగాకులో పొటాసియం వినియోగం పెంచడం వల్ల కొంత హై గ్రేడు పొగాకు దిగుబడి సాధించవచ్చు అని పొగాకు మండేల మీద ఎక్కవ కాలం చెడిపోకుండా ఉండే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. రైతు సోదరులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలనికోరారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి అధికారి అశోక్ రాజ్ ఐటీసీ కంపెన్ ప్రతినిధి జి.వెంకటేష్ , జిపిఐ కంపెనీ ప్రతినిధి షేక్. రబ్బానీ రైతులు పాల్గొన్నారు

# అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం..

రామజన్మభూమి ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ ఇవాళ ఆలయ శిఖరంపై పవిత్ర కాషాయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ 'ధ్వజారోహణ్ ఉత్సవ్' కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. ఈ వేడుకతో ఆలయ నిర్మాణ ప్రక్రియ సంపూర్ణమైంది. ఆలయం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ జెండా 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పు ఉంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన ఒక పారాచ్యూట్ నిపుణుడు దీన్ని తయారు చేశారు. సుమారు 2 నుంచి 3 కిలోల బరువుండే ఈ జెండా, ఎత్తైన ప్రదేశాల్లో బలమైన గాలులను సైతం తట్టుకునేలా రూపొందించబడింది. శ్రీరాముడి సూర్యవంశ వారసత్వానికి ప్రతీకగా సూర్యుడి చిహ్నంతో పాటు ఓం, కోవిదార వృక్షం గుర్తులు ఈ జెండాపై ఉన్నాయి. అంతకుముందు ప్రధాని మోదీ, భగవత్ వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీరామ దర్బార్ గర్భగృహంలో శ్రీరామ లల్లాకు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యకు చేరుకున్న ప్రధానికి ఘన స్వాగతం లభించింది. సాకేత్ కాలేజీ హెలిప్యాడ్ వద్ద సీఎం యోగి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని రోడ్‌షోలో పాల్గొని ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని ఆలయ ప్రాంగణంలోని సప్త మందిరాలను కూడా సందర్శించారు. మహర్షి వశిష్ఠ, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, అహల్య, నిషాదరాజ గుహ, మాతా శబరిలకు అంకితం చేసిన ఈ ఆలయాల్లో ప్రార్థనలు చేశారు. అనంతరం శేషావతార్, మాతా అన్నపూర్ణ మందిరాల్లోనూ పూజలు నిర్వహించారు. ఈ పతాకం కేవలం మతపరమైన భక్తికి మాత్రమే కాకుండా భారతదేశ సనాతన సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నమని నేతలు పేర్కొన్నారు.

# డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు..

డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

# తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్..

డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామని ఆమె అన్నారు. ఎన్నికల షెడ్యూల్‌ను సెప్టెంబర్ 29న ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే వచ్చిందని ఆమె గుర్తు చేశారు. తొలి దశలో 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు... రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలకు, 38,350 వార్డులకు... మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలకు, 36,452 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 1.66 కోట్ల మంది గ్రామ ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు.

తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లను నవంబర్ 27 నుంచి స్వీకరిస్తారు. రెండో విడత ఎన్నికలకు నవంబర్ 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు

# 'రైతన్నా-మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.



కావలి,

ఆముదాలదిన్నె గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'రైతన్నా – మీకోసం' కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి రైతు ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సందేశ పత్రంను అందజేశారు. ఎమ్మెల్యే రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వ్యవసాయ శాఖ పథకాల గురించి వివరిస్తూ,వారి సమస్యలనుఅడిగితెలుసుకున్నారు.రైతులసమస్యలపరిష్కారానికి ప్రభుత్వము కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అక్షర విజేత

26 బుధవారం నవంబర్ 2025

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పం

## సర్కారు తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు - అట్టహాసంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మహిళా సాధికారత సాధనలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహెూన్నత సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గుర్తు చేశారు. బోధన శాసనసభ నియోజకవర్గం పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు మంగళవారం బోధన్ పట్టణంలోని రోటరీ భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో వడ్డీ లేని రుణాల చెక్కులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సెగ్మెంట్ పరిధిలోని 3703 సంఘాలకు వడ్డీ లేని రుణాల రూపేణా ప్రభుత్వం రూ. 4.28 కోట్ల నిధులను వారి ఖాతాలలో జమ చేసింది. ఈ మేరకు మహిళా సమాఖ్యకు కలెక్టర్ లాంచనంగా చెక్కును పంపిణీ చేశారు. నల్గొండ తరువాత రాష్ట్రంలో అత్యధికంగా నిజామాబాద్ జిల్లాకు వడ్డీ లేని రుణాల కింద ప్రభుత్వం 23.26 కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇతోధిక తోడ్పాటు గురించి ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సమాఖ్య ప్రతినిధులు ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు. బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలతో



వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా సాధించిన ఆర్థిక ప్రగతి గురించి వివరిస్తూ, తోటి సభ్యులలో స్ఫూర్తిని పెంపొందించారు. నాణ్యతతో కూడుకుని ఆకర్షణీయంగా ఉన్న ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుండడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ఆయా కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రతి మహిళా సభ్యురాలు అవగాహన కలిగి ఉండాలన్నారు.



అప్పుడే అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యం దిశగా ముందుకు సాగుతారని సూచించారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, యూనిఫాంల స్టిచింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి వాటిని సైతం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. కేవలం ఆర్థిక ప్రగతి మాత్రమే కాకుండా సామాజిక అభివృద్ధిని సైతం సాధించేలా మహిళలను చైతన్యవంతులను చేయాలని సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, స్వయం సహాయక సంఘాలలో కొత్త సభ్యులను విరివిగా చేర్చుకుని, వారు కూడా ప్రభుత్వ తోడ్పాటును పొందేలా చొరవ చూపాలని అన్నారు. సభ్యుల సంఖ్య పెరిగితే సమిష్టి తత్వంతో వ్యాపారాలను మరింతగా విస్తరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మండల సమాఖ్య సమావేశాలలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి విస్తృత చర్చ జరపాలన్నారు. మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరిట మంజూరు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం రుణాలను కూడా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో రూ. 67కోట్ల రుణాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసిల్దార్ విఠల్, ఐ.కే.పీ డీపీఎం రాచయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

### -భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.







అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో గల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకం మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 3508 స్వయం సహాయ సంఘాల సభ్యులకు 4 కోట్ల 43 వేల 782 రూపాయల వడ్డీ రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కె.గురునాథ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 46 తక్షణమే రద్దుచేసి 42% చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎలక్షన్లు జరపాలి...







అక్షర విజేత దేవరకొండ రూరల్

సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ గుండ్లపల్లి మండల కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ ఆధ్వర్యంలో 200 మందితో బీసీ సంఘం సభ్యులతో భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ 42% రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎలక్షన్లలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన విధంగా కట్టుబడి ఎన్నికలు జరపాలని 46 జీవోని తీసుకొచ్చి రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చెప్పడం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం వద్దకు వెళ్లి రాజ్యాంగ సవరణ ద్వారా 9 షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ శాశ్వతమైన పరిష్కారం చూపుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా పార్టీలు బీసీలకు న్యాయం చేయాలని కోరారు బాదామోని శ్రీనివాస్ గౌడ్, తండు చంద్రయ్య గౌడ్, గిరమోని శ్రీనివాస్, రెడ్డి కోటేష్,అమనగంటి కృష్ణ కడ్తాల బాలస్వామి కలీం ,గుర్రం సురేష్ నేత, బయ్యా మల్లయ్య యాదవ్, ఎండి రషీద్, పొలం లక్ష్మణ్,వావిల్లా సాలయ్య పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### -ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం మండలం తులేకాలన్ (పేతుల్ల) గ్రామంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ ప్రారంభం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ హాజరై మాట్లాడుతూ...మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ లో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని మహిళను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, గతంలో కన్నా నాణ్యమైన చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో అన్ని పథకాలను ప్రజా ప్రభుత్వం పూర్తి



చేస్తుందని, గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లే తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని విడతల వారీగా నిధులు మంజూరు చేస్తూ ప్రతి పథకం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మల్లేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ జక్కుల మల్లేష్, భాగ్యమ్మ, గంగమ్మ, మమతా, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# నవవధువు వివాహానికి నగదు అందజేత

### -హిమగిరి ఆప్త మిత్ర బృందం చేయూత

అక్షర విజేత గజ్వేల్:



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోమటి బండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన ఉబ్బని మల్లయ్య భారతి లా కూతురు నికితా వివాహానికి హిమగిరి ఆప్తమిత్ర బృందం తరపున బారు అరవింద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సింగీతం అశోక్ గౌడ్, బింగి శ్రీనివాస్ కొలుగూరు నరేష్ గౌడ్, మద్ది నరేందర్, తత్తరీ గిరిబాబు, షకీల్,మల్లం సుమతి,ఉబ్బని ఆంజనేయులు, తుం రామ్, గడ్డం నవీన్, తత్తరి గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న నరసింహారెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :



సిద్దిపేట జిల్లా జగదేవ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైతర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం రోజు నాచారం లక్ష్మీ నరసింహ స్వామి నీ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ అర్చకులు వారి గోత్రనామాల పేరిట ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు,నిర్వహించారు.దంపతులను స్వామివారి శేష వస్త్రం తో సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా వందేమాతర గీతం 150 ఏళ్ల విజయోత్సవం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



వందేమాతర గీతం 150 ఏళ్ల విజయోత్సవం భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, వీరపట్టణం మున్సిపాలిటీలోని శ్రీ చైతన్య విద్యాలయంలో బీజేపీ వీరపట్నాం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాయకులు విద్యార్థులకు వందేమాతరం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆడెపు రాఘవేంద్ర స్వామి,
*ప్రధాన కార్యదర్శి జెనిగ శ్రీనివాస్ యాదవ్,
*బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి,
*బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్,
*మున్సిపల్ ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్, మైలారం శివ, ఓబీసీ మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు ఆకుల సాయిరాం, కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవపురం గోవర్ధన్, జర్రిగల అశోక్, సందీప్, మని, సాయి, అభిషేక్, రాణా, సంతోష్, విజయ్ తదితరు పాల్గొన్నారు.

# దేవరకొండ సహాయ కోశాధికారి కుమారి జువేరియాను సత్కరించిన పెన్షనర్స్ సంఘం....

అక్షర విజేత దేవరకొండ రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ వారు కార్యవర్గ సమావేశం నందు స్థానిక దేవరకొండ సబ్ ట్రెజరీ ఆఫీస్ సహాయ కోశాధికారిని కుమారి జువేరియా మేడంను సేవాసదనంనకు ఆహ్వానించి ఉచిత రీతినా శాలువతో అధ్యక్ష, కార్యదర్శులు,కోశాధికారి, తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి సన్మానించారు. సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ కొందరు ఫ్యామిలీ పెన్షనర్స్ పుట్టిన తేది నమోదు లేక వారికి అడిషనల్ క్వాంటం రాక నష్టపోతున్నారు సమస్య పరిస్కారం చేయగలరని కోరినారు. సహాయ కోశాధికారి మాట్లాడుతూ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురాగలరు. పరిస్కారం చేయగలను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి




ఐజాక్, పడమటి శాంతకుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు తాడిశెట్టి సుదర్శన్, బొలుసాని సత్యనారాయణ కార్యవర్గం, కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాలుగోన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట్ మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో ఈరోజు కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులు మొత్తం 41 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరల వరకు సమయం పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వారు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా



ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించవలసింది ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు శంకరంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేసిన రేవంత్ రెడ్డి

## -బతుకమ్మ చీరల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## -గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్:
బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేసిన రేవంత్ రెడ్డి బతుకమ్మ చీరల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలంఅయింది అని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట సభలను ఏర్పాటు చేసి అమలు కాని రిజర్వేషన్లతో బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం తెలంగాణ బీసీ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు.
రేవంత్ రెడ్డి బీసీ ప్రజలతో చెలగాటమాడుతున్నారని రాబోయే రోజులలో బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతారని తెలిపారు. భారతదేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ జరుపుతారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేయలేదని కేవలం సర్పంచ్ ఎన్నికల లో ఓట్ల కోసమే నామమాత్రంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్నారని అది కూడా పూర్తిగా చేయడం లేదని ఒక్క గ్రామంలో 1000 మంది మహిళలు ఉంటే కేవలం 300 మంది మహిళలకు మాత్రమే బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తూ మిగితా 700 మంది మహిళలకు 70% మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడం చాలా దారుణం అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 18 సంవత్సరాల నుంచి పండు ముసలామె వరకు పార్టీలకతీతంగా అధికారులతో బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు.
ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని విధాలుగా మోసం చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వడంలో మోసం, చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీల పంపిణీల మోసం, ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వడంలో మోసం వృద్ధులకు 4000 పెన్షన్లు ఇవ్వడంలో మోసం ఆటో డ్రైవర్లకు కూలి రైతులకు 12 వేల రూపాయలు



ఇవ్వడంలో మోసం కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వడంలో మోసం రైతులకు 24 గంటల కరెంటు మద్దతు ధర కల్పించడంలో మోసం నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడంలో మోసం రైతులకు బోనస్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని తెలిపారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి 2 లక్షల 50 వేల కోట్ల అప్పుచేసి ఏ సంక్షేమ పథకానికి ఖర్చుపెట్టారో, ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్లాక్మెయిల్ దోపిడి రాజకీయాలు చేస్తున్నారని ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికలలో ప్రజల సొమ్మును ఖర్చుపెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసారని మండిపడ్డారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక చిల్లిగవ్వ కొత్త పని కూడా చేయలేదని ఎద్దేవ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కటింగ్ చేస్తున్నారని ఒక కొత్త అభివృద్ధి కార్యక్రమం ఇప్పటివరకు చేయలేదని మండిపడ్డారు.
కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కొబ్బరికాయలకు మాత్రమే పరిమితమైందని తెలిపారు.
తెలంగాణ రాష్ట్రంలో ఒక శాడిస్ట్ ముఖ్యమంత్రి, రాజ్యమేలుతున్నాడని మండిపడ్డారు గత కేసిఆర్ ప్రభుత్వంలో సబండవర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.
గత కేసిఆర్ ప్రభుత్వ హయాంలో కాలేశ్వరం మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగలాంటి అనేక ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందన్నారు.
మిషన్ కాకతీయ మిషన్ భగీరథ హరితహారం లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి గ్రామాలను పట్టణాలను పరిశుభ్ర గ్రామాలుగా పచ్చని గ్రామాలుగా అభివృద్ధి గ్రామాలుగా మార్చిన ఘనత కెసిఆర్ ది అన్నారు. గత కెసిఆర్ పాలనలో భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా ఉందని గుర్తు చేశారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో దివాలా రాష్ట్రంగా మారిందన్నారు
ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు గతంలోని కేసీఆర్ ప్రభుత్వానికి నేడు రాజ్యమేలుతున్న శాడిస్ట్ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీర్ ఇస్ వేసుకొని ఎన్నికలలో ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, మాజీ ఎంపీపీ అమరావతి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, సర్పంచులు దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీలు స్వామి, ఆంజనేయులు, అశోక్, నాయకులు మద్దిరాజిరెడ్డి రఘుపతి రెడ్డి, ఉమర్, అహ్మద్ తదితరులున్నారు

# కాంగ్రెస్ పాలనలో మహిళా అభ్యుదయం

## - డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళా రంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అభ్యుదయం సాధిస్తుందని అన్ని రంగాల్లో అభ్యుదయం సాధిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ మండలం పాల్దా గ్రామంలో 24, మోపాల్ మండలం న్యాల్కల్ గ్రామంలో 39 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పంపిణీ చేశారు. గుండారం గ్రామంలో రూరల్ నియోజకవర్గానికి 550 మహిళా సంఘాలకు సంబంధించి రూ. 6కోట్ల 80 లక్షల రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని, చిరు వ్యాపారలకే పరిమితం కాకుండ పెద్ద పెద్ద వ్యాపారాలు చేసుకునేందుకు చేయూత అందిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని భూపతిరెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని, ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అడిగిన వారందరికీ రేషన్ కార్డులను సైతం మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్నారని, దీంతో ఓర్వలేని టిఆర్ఎస్ బిజెపి నాయకులు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే గడిచిందని రాబోయే మూడు సంవత్సరాల్లో మిగతా హామీలను సైతం పూర్తి చేసి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి అండగా నిలవాలని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, నాయకులు శ్రీధర్, జనార్దన్, సతీష్,



రాజేష్ శర్మ, గంగా ప్రసాద్, భోజన్న, గంగాధర్, కిరణ్ రావు, ఒడ్డెన్న, శ్రీధర్, ఉమ్మాజీ నరేష్ తదితరులు పాల్గొన్నారు





# మంగళపల్లి లో చీరలు పంపిణీ

అక్షర విజేత, చొప్పదండి
చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి, ఓరుగల రమేష్, వెల్మ బాలకృష్ణారెడ్డి, ఒన్నారం మల్లయ్య, బడుగులత, తార, మహిళలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగించే నూతన మద్యం దుకాణ స్థలాలపై చర్యలు తీసుకోవాలి.

## సిద్దిపేట పోలీస్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన గజ్వేల్ బిజెపి నాయకులు.

అక్షర విజేత గజ్వేల్:
గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్ లో వైన్స్ యొక్క నిర్మాణం జరుగుతుంది ఇదే సంగాపూర్ రోడ్ లో సంతోషిమాత దేవాలయం ఐఓసీ సముదాయం బాలికల ఎడ్యుకేషనల్ హబ్ ప్రజలు ఉదయం పూట సాయంత్రం వాకింగ్ చేసుకునే గ్రౌండ్ కలదు ఇట్టి గ్రౌండ్



ఎదురుగానే వైన్స్ నిర్మాణం జరుగుతుంది. గతంలో పిడిచేడు రోడ్ లో జననివాసాల మధ్య వైన్స్ ఉండడం వలన అక్కడ మందు తాగి విచక్షణ కోల్పోయి చత్రపతి శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేయడం వల్ల గజ్వేల్ లో చాలావరకు గొడవలు జరిగాయి. ఇది పరిణామం దృశ్య దేవాలయ'కు నిత్యం మహిళలు వస్తుంటారు. ప్రజల శ్రేయస్సు దృష్టి పెట్టి నిర్మాణంలో ఉన్న వైన్స్ ను మరొక ప్రదేశంలో మార్చగలరని గజ్వేల్ బిజెపి నాయకులు సిద్దిపేట కమిషనర్ విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మరి శ్రీను, దేవులపల్లి మనోహర్ యాదవ్, వెంకట్ రెడ్డి, సురేష్ శివకుమార్, నాయిని సందీప్, బార్ అరవింద్, మంకిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి సీసీ రోడ్డు డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 20 లక్షల నిధులతో కళాశాల భవన మరమ్మత్తు పనులకు మరియు పట్టణంలోని పాత గ్రామపంచాయతీ దగ్గర సిసి రోడ్డు మరియు పాత బస్టాండ్ దగ్గర సిసి రోడ్డు మరియు డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన చేసిన



నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ధర్మారం ప్రజల ముద్దు బిడ్డ మండల బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైతర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ధర్మారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారులు లక్ష్యం తో చదవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ లక్ష్యంతో చదివితే పేదరికం అడ్డం రాదు అని చెప్పారు. మంగళవారం రోజు నా పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడం లోనే ఆనందం సంతృప్తి



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజు, గ్రామ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ కేసులో ఏడుగురికి జైలు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 25 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాలతో మంగళవారం కౌన్సెలింగ్ ట్రాఫిక్ సిఐ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నూర్జా హాన్ ఎదుట హాజరుపర్చగా ఏడుగురికి వారం రోజుల పాటు జైలు శిక్ష 17 మందికి ఒకరికి రూ. 10 వేల చొప్పున, మరొకరికి రూ.11000 జరిమానా విధించారని సిఐ వెల్లడించారు.



# నేటి సమాజంలో మహిళలు గృహహింస,వరకట్న కేసుల కంటే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి వ్యక్తిగత భద్రతను కోల్పోతున్నారు..

## -మహిళ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వక్తల వెల్లడి











అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :
వరకట్న కేసుల కంటేప్రస్తుత సమాజంలో గృహహింస,వరకట్న కేసులు కాస్త వరకు తగ్గుముఖం పట్టినప్పటికీ సైబర్ నేరగాళ్ల వేధింపుల బారిన మహిళలు,పురుషులు ఎక్కువగా బాధపడుతున్నారని ప్రముఖ వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు.. అనవసర యాప్ ల వాడకం వ్యక్తిగత సమాచారాన్ని మొబైల్ లో ఉంచడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు.. ఎవరికి వారు ఇబ్బందులు పడకుండా ఉండడం వారి చేతుల్లోనే ఉంటుందని మహిళా హింస వ్యతిరేక దినోత్సవ సందర్భంగా వారు పేర్కొన్నారు..స్త్రీ శక్తి ఎంతో గొప్పదని కానీ ఆ శక్తిని మనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల న్యూ అంబేద్కర్ భవన్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్, మహిళా, శిశు ,దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేఖ దినోత్సవ నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి ప్రస్తుత సమాజంలో ఎక్కువగా గృహహింస లాంటి కేసులు చాలావరకు తగ్గుముఖం పట్టినప్పటికీ డిజిటల్ వయోలెన్స్ అలాగే సైబర్ క్రైమ్ నేరగాళ్ల వేధింపులతో ఎక్కువమంది మహిళలు యువతులు అలాగే లింగ వివక్ష లేకుండా మగవారు సైతం తీవ్ర ఇబ్బందుల బారిన పడుతున్నారని తెలిపారు.. అలాగే ఎక్కువగా సోషల్ మీడియా వాడడం వల్ల తమ వ్యక్తిగత విషయాలకు సంబంధించి తమ వ్యక్తిగత ఫోటోలు సైతం బయటకు రావడం ద్వారా వారు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ లకు సైతం పాల్పడుతున్న ఘటనలు సైతం కొక్కొల్లులుగా ఫిర్యాదులు రావడం జరుగుతుందని తెలిపారు.. ఎప్పుడైనా తమ వ్యక్తిగత సమాచారాన్ని ఫోటోలను అనవసర యాప్లను ఓపెన్ చేయడము లాంటివి చేయవద్దని సూచించారు.. మన భారతదేశంలో ఎక్కువగా మహిళల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిపారు.. కానీ అలాంటి స్త్రీ శక్తిని మనం సద్వినియోగం చేసుకోవడం లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బసవ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం తాను పోలీస్ శాఖలో విధులు చేపట్టిన సమయంలో ఎక్కువగా వరకట్న వేధింపుల కేసులు, ఇతర కేసులు ఎక్కువగా వచ్చేవి అని కానీ ప్రస్తుతం అవి తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రస్తుతం ఎక్కువగా సోషల్ మీడియా డిజిటల్ అరాస్మెంట్ లాంటి కేసులు ఎక్కువగా చూడడం జరుగుతుందని తెలిపారు. అలాగే సోషల్ మీడియా సోషల్ వాట్సాప్ ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ ఇలాంటి ఎన్నో రకాల ఫైల్స్ ఓపెన్ చేయడము పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇవ్వడం అలాగే ఉద్యోగులు మారుతున్న కాలానుగుణంగా మహిళలు పురుషులు కలిసి ఒకే చోట పని చేయడము అలాగే ప్రేమ కో ఎడ్యుకేషన్ లో యువత కలిసి తిరగడము ప్రేమ ఎడ్యుకేషన్ ఫోన్స్ ఎక్కువ వాడడం వల్ల ఇలాంటి డిజిటల్ వేధింపుల కేసులు నమోదు కావడం జరుగుతుందని తెలిపారు ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ఖచ్చితంగా నిఘా ఉంచాలని సూచించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్ కిరణ్ కుమార్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి .రాజశ్రీ స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, మహిళా కమిషన్ సభ్యురాలు సూదాం లక్ష్మి లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎక్కువగా మహిళలు శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారని తెలిపారు.. అయితే ఎక్కువగా మహిళల్లో డిజిటల్ ఎమోషన్ లైంగిక వేధింపులు, ఆర్థిక లావాదేవీల వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం అసలు ఏ రకంగా చెప్పినప్పటికీ చూస్తున్న పరిస్థితులను బట్టి ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడడం మరియు అనవసర యాప్ల వాడకం, తమ వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్లో ఉంచడం ద్వారా ఆ వ్యక్తిగత సమాచారం ఇతరులకు చేరడం ద్వారా ఫోటోలు మార్ఫింగ్ అనేటివి చాలా జరుగుతున్నాయని తెలిపారు ఎప్పుడైతే ఫోటో మార్ఫింగ్ లు ఇలాంటివి జరిగినప్పుడు కుటుంబ కలహాలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో బిగుసుకు పోతున్నారని వారు తెలిపారు. ప్రస్తుతం వస్తున్న ఏదైతే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వస్తున్న వీడియోలు ఫోటోసు ఏది నిజం ఏది అబద్ధం అనేది తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఏది ఏమైనా ఫోన్స్ లో వాడకము, వాటిలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచడము ఇతర యాప్ లు వాడడం తక్కువ చేసుకోవాలని సూచించారు.. అలాగే 24 గంటలపాటు ఆ పని ఈ పని ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ స్నేహ సొసైటీ ప్రాజెక్టు నిర్వహిస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది 24 గంటలు సేవలందించడం జరుగుతుందని తెలిపారు. సఖి వన్ స్టాప్ సెంటర్ 2017లో ఏర్పడినప్పటికీ గత 8 సంవత్సరాలుగా పేద ధనిక ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండ చట్ట ప్రకారంగా బాధిత మహిళలకు నిర్విరామంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి ప్రభుత్వ అధ్యక్షత వహించగా, శ్రీలత, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ రేఖ సఖి వన్ స్టాప్ సెంటర్ ,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ పాల్గొని ప్రసంగించారు.
ముందు సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటేశ్వరరావు, సిఐ శ్రీనివాసరావు సైబర్ క్రైమ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులు, చివరిగా స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం..

జహీరాబాద్
సోమవారం రోజు రాత్రి జహీరాబాద్ మండలం హుగ్గేల్లి తండాలో పార్టీ నాయకులు రాథోడ్ భీమ్ రావు నాయక్ ఇంట్లో జరిగిన ఉత్సవ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వై.తరుణ్, శికారి గోపాల్,భీమ్ రావు, చెంగల్ జైపాల్,రాథోడ్ మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు చీరల పంపిణీ

ఝరాసంగం)
మహిళాల ఆత్మ గౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరాలను అందిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండల పరిధిలోని కుడి సంగం మంగళవారం రోజున మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసి మాట్లాడారు, అంతే కాకా మండలములో ఎలాంటి అభివృద్ధి జరగాలన్న కాంగ్రెస్ తో నే సాధ్యంవుతుంది అన్నారు. మరియు మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను ఇస్తుందని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమములో సి సి విట్టప్ప, వి వో ఏ నర్సిములు,,అంగన్వాడీ టీచర్ జగదాంబ, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పి. సుధాకర్ రెడ్డి, అనిత ప్రమీల,అరుణ,భాగ్యమ్మ , డ్వాక్రా గ్రూప్ మహిళలు, తదితరులు, పాల్గొన్నారు........

# డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి

(పెన్ గన్ న్యూస్ రాయికోడ్ 25నవంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హుల్గెర గ్రామంలో మంగళవారం నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా ఆదేశాల మేరకు డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగింది.ఇందిరమ్మ రాజ్యంలో మహిళల కొరకు అనేక పథకాలను తీసుకొచ్చిందని వారు అన్నారు.డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం గ్రామ మాజీ సర్పంచ్ సిద్దన్న,మండల యూత్ ఉపాధ్యక్షులు అశోక్,గ్రామ యూత్ అధ్యక్షులు దస్తగిరి,మహిళా సంఘం నాయకులు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఇఓ గంజి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ సభకు ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ రెడ్డి కి ఆహ్వాన పత్రిక ఇచ్చిన పిఆర్టియు టిఎస్ ఉద్యోగ సంఘం నాయకులు

కల్హేర్
కల్హేర్ మండల విద్యాధికారి గంజి శ్రీనివాసులు ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమానికి డిసెంబర్ 1 న ఉదయం 11 గంటలకు వెంకటాద్రి గార్డెన్ మాసాన్ పల్లి కాల్హేర్ యందు నిర్వహించడం జరుగుతుంది ఈ సభకు ముఖ్య అతిథులుగా రావాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి ని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగల్‌గిద్ద ఎంఈవో మన్మధకిశోర్, పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కం పాండురంగారెడ్డి, పిఆర్టియు టిఎస్ రూరల్ మండల అధ్యక్షులు శివరాం నాయక్ నారాయణఖేడ్ అర్బన్ శాఖ ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ , కల్హేర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ పాల్గొన్నారు



# త్వరలో కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపనున్నారు

## కందుకూరు ప్రజల కల సాకారం చేశారు- మాట తప్పని నేతగా ప్రజల హృదయాల్లో నిలిచారు

## రాజకీయాల్లో ఇంటూరి మార్కును పదిలపరిచారు

కందుకూరు,
గత మూడు సంవత్సరాల క్రితం వైకాపా పాలనలో సాధ్యసాధ్యాలను మరచి , అహేతుకంగా కందుకూరును నెల్లూరు జిల్లాలో ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా కలపడం... దీనిపై ప్రజా ఆగ్రహం పెల్లుబికిన, పలు ప్రజా సంఘాలు నెలలు తరబడి నిరసన దీక్షలు చేబూనిన, నాటి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి , ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా కందుకూరును నెల్లూరు జిల్లాలో కలిపి, ప్రజా ఆగ్రహాన్ని చవిచూచింది ఈ నేపథ్యంలో ఎన్నికలవేళ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తాను గెలిచిన వెంటనే కందుకూరు నెల్లూరు జిల్లా నుండి యధావిధిగా తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడం జరుగుతుందని, తన మొదటి హామీగా ఆ రోజు ప్రజలకు విన్నవించారు. నేడది సాకారం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం కందుకూరు ప్రకాశం జిల్లాలో కలుపుతూ, మరి కొద్ది రోజుల్లో అధికారిక ఉత్తర్వులు ఇవ్వనున్నారు .ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఇంటూరి కృషి , ఎమ్మెల్యే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేటువంటి నైజం ను ప్రజలు హర్షిస్తున్నారు.. కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపడం సముచితమని, ఈ విషయంపై ఎమ్మెల్యే ఇంటూరి సక్రియాత్మకంగా , పని చేయడం పట్ల, వారు ఆయన నిబద్ధతను కొనియాడుతున్నారు



# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై ఆకర్షితులై టిడిపిలో చేరికలు -ఎమ్మెల్యే ఇంటూరి

-15 కుటుంబాలు టిడిపిలో చేరిక







కందుకూరు,
కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయతీ రాళ్లపాడు గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు బుధవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకీ రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ కండువాలు ధరించారు. ముందుగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వర్గానికి న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనేనని, గత ప్రభుత్వంలో ప్రజలు అనుభవించిన అస్తవ్యస్త, విధ్వంస పరిపాలనకు పూర్తి విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు నమ్మకం, న్యాయం, సంక్షేమం అందిస్తున్నదని అన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల జీవితాల్లో నూతన ఆశలు నింపుతున్నారని, యువనేత మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ భారీ పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. టిడిపిలో చేరిన కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ, కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామీణాభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ తమను ఆకట్టుకుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి తాము కట్టుబడి పనిచేస్తామని వారు భరోసా ఇచ్చారు.మన్నేపల్లి రమేష్, మన్నేపల్లి సురేష్, మేలింగి తిరుపాలు, తాళ్లూరి మాలకొండయ్య, మన్నేపల్లి నాగేశ్వరరావు, మన్నేపల్లి ప్రసంగి, ఇంద్రకంటి రమేష్, నూకతోటి అలరాజు, జవంగుల ఆంజనేయులు, మన్నేపల్లి ధనుష్, మన్నేపల్లి లక్ష్మీనరసయ్య తదితరులు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల తెలుగు రైతు అధ్యక్షులు మద్దెల రామారావు సహా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు పూరేటిపల్లిలో కొనసాగుతున్న నిత్యాన్నదానం




గుడ్లూరు  తి మండలంలోని పూరేటిపల్లి గ్రామంలో మాలలు ధరించిన భక్తులకు నిత్యాన్నదానం కొనసాగుతోంది. మాలలు ధరించిన నాటి నుంచే ప్రతిరోజ గ్రామంలోనీ  అయ్యప్ప స్వామి మాలలు ధరించిన వారితో పాటు ఆ మార్గంలో  వెళ్లే స్వాములకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2:30 వరకు భోజనం పెడుతున్నారని నిర్వాహకులు తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గనిపినేని  వెంకటేశ్వర్లు, శ్రీహరి కాకు వెంకటేశ్వర్లు, కుర్ర కోటేశ్వరరావు, బుర్రు బాల చెన్నయ్య, దండిపోయిన బాలాజీ, అత్తింటి సతీష్ ,మదన్, మహేష్, వైసిపి పాలప నాయుడు తదితర స్వాములు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు




గుడ్లూరు, : మండలంలోని పాజర్ల గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ఇటీవల పదోన్నతి బదిలీపై బసిరెడ్డి పాలెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా నియమితులైన శ్రీనివాస రావు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గుడ్లూరు మండలంలోనే పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించేందుకు తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు సూచించారు. ఆయన వెంట  ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీ లత, పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య తదితరులు ఉన్నారు.


# ఎమ్మెల్యే ఇంటూరి సూచనలతో మాధవరంలో రైతన్న మీకోసం

కందుకూరు,



ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మాచవరం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి గ్రామ టిడిపి నాయకుడు సూరం  చిరంజీవి రెడ్డి మరియు కార్యకర్తలు హాజరు కావడం జరిగినది ఎండిఓ ఆఫీస్ ద్వారా ఈవో ఆర్ డి వెటర్నరీ డాక్టర్ మరియు వారి స్టాఫ్ అగ్రికల్చర్ నుంచి నాగజ్యోతి మరియు రైతులు పాల్గొనడం జరిగినది  ఈ కార్యక్రమం ద్వారా రైతులకు అన్నదాత సుఖీభవ మన సీఎం చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం ద్వారా రైతులకు 5000 రాష్ట్ర గవర్నమెంట్ తరపున కేంద్రం ద్వారా మోడీ ద్వారా 2000 మొత్తం కలిపి 7000 రైతుల అకౌంట్లోకి జమ చేయడం జరిగినదని రైతులకు చెప్పడం జరిగినది ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నీటి పొదుపు విషయం ఆర్గానిక్ పంటల గురించి పచ్చి రొట్టె ఎరువుల గురించి మరియు ఎవరికైనా డబ్బులు పడని వారు అగ్రికల్చర్ వారి ద్వారా అప్లై చేసుకుని వచ్చేట్లు చూసుకోవలసినదిగా సూచించడం జరిగినది

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించండి



వలేటివారిపాలెం   కూటమి ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందించాల్సిన బాధ్యత ప్రతి సచివాలయ సిబ్బందిపై ఉందని ఎంపీడీవో వై శంకర్రావు అన్నారు. మంగళవారం కలవల్ల గ్రామ సచివాలయం ను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అందరూ నిర్ణీత సమయంలో విధులకు హాజరై ఉన్నారని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 10.30 గంటల లోపు హాజరు కావాలని, సాయంత్రం 5.00 గంటల తర్వాత సచివాలయం ను వదలి వెళ్లాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.



# వైద్యం ఒకరికి, ప్రిస్క్రిప్షన్ మరొక పేరు

కడియం

ప్రభుత్వ ఆసుపత్రిలో దామిశెట్టి రత్నకుమారి పేరుకు బదులుగా వేరొకరి పేరుతో  వైద్య పరీక్షలు,ఎక్సరే మరియు మందులు రాసారని రత్నకుమారి భర్త నాగరాజు ఆరోపించారు. మండల కేంద్రం కడియం ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిమిత్తం ఆసుపత్రికి దామిశెట్టి రత్నకుమారి వెళ్లారని ఆమె భర్త నాగరాజు తెలిపారు. అయితే సిబ్బంది నిర్లక్ష్యంతో తమ భార్య మెడికల్ ప్రిస్క్రిప్షన్ నమోదు చేయమంటే మరొకరి పేరుతో చేయించారని ఆయన ఆరోపించారు. ఎక్స్ రే మరియు రక్త పరీక్ష వివరాలు, మందులు కూడా  వేరొకరి పేరు రాశారని, అదే విషయమే సిబ్బందిని నిలదీయగా వైద్యులు మరియు సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరికి బదులు వేరొకరికి వైద్యం జరిగితే బాధ్యులు ఎవరన్నారు. నిర్లక్ష్యానికి కారకులపై చర్యలు తీసుకోవాలంటూ  మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్టు నాగరాజు తెలిపారు. తాసిల్దార్ వివరణ అడగగా నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు సంబంధిత ఆరోగ్య శాఖ  అధికారులకు వాస్తవాలు తెలపాలని సిఫార్సు చేసినట్టు ఆయన తెలిపారు. ఇదే విషయమై ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మాధురిని వివరణ అడగగా.  రత్నకుమారి అక్టోబర్ నెలలో ఆసుపత్రి  నందు జాయిన్  అయిన సమయములో ఆధార్ లింక్డ్ ఫోన్ నెంబర్ తో  ఓపీ జనరేట్ చేసి వైద్యం చేయడం జరిగినదన్నారు.

మంగళవారం ఓపి జనరేషన్ సమయంలో పేషెంట్స్ ఇచ్చిన మొబైల్ నెంబర్ వేరొకరి ఆధార్  లింకు చేయడం  కారణంగా వేరే వారి పేరు మీదగా ఓపీ జనరేట్ చెయ్యడం జరిగిందన్నారు.అయితే సెక్యూరిటీ గార్డ్  నిరక్ష రాస్యత కారణంగా ఓపీ కౌంటర్ నందు కనుకోమని వారికి చెప్పారని ఆమె తెలిపారు. రత్నకుమారి పేరును ఓపీ కౌంటర్ నందు సరిచేసుకోకపోవగా ఓపీ తప్పు గా ఇచ్చియున్నారనీ అభియోగం చేస్తున్నారన్నారు. ముందుగా హెచ్.డి.ఎస్ మెంబర్స్ తో రికమండేషన్ చేయించి తొందరగా ఓపీ చూసి పంపించవలసిందిగా ఒత్తిడి చేశారని ఆమె ఆరోపించారు.

అందువల్లే ఈ అభియోగమని ఆమె అన్నారు. ఓపీకి సంబంధించిన వివరాలు ఏ.బి.హెచ్.ఎ మరియు ఆరోగ్యశ్రీ అధికారులకు సమర్పించామని ఆమె తెలిపారు

# "కడియం షష్టి ఉత్సవానికి ఏర్పాట్లు శూన్యం"



కడియం

మండల కేంద్రమైన కడియం శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవానికి కనీసం ఏర్పాట్లు చేయకపోవడం పట్ల భక్తులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎంపీ గిరజాల వెంకటస్వామి నాయుడు కుటుంబ సభ్యులచే  నిర్మించబడిన ఈ ఆలయంలోని షష్టి ఉత్సవాలను గతంలో గ్రామ రైతాంగం ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరిపేవారు. క్రమేపి గ్రామ రైతు సంఘం ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు.అయితే ముందు రోజు రాత్రి జరిగే స్వామివారి కల్యాణోత్సవాలను గిరజాల కుటుంబ సభ్యులు స్వీయ నిధులతో జరుపుతున్నారు. రథోత్సవం, తీర్థం జరిగే ఆ ప్రాంతంలో కాని, స్థానాలరేవులలో కానీ పంచాయితీ ఇప్పటివరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ఆలయ సమీపమంతా చెత్తాచెదారం నిండి ఉండటంతో షష్టి ఉత్సవాలు రేపేనా అన్న ఆశ్చర్యం కలుగుతుంది. దీనిపై ఈవోను వివరణ కోరగా ఈ ఉత్సవాలు మా ఎండోమెంట్ పరిధిలోనివి కాదని మా వంతు బాధ్యతగా పంచాయతీ వారికి, పోలీసు వారికి, ఎలక్ట్రికల్ అధికారులకు, ప్రభుత్వ వైద్యాధికారులతో పాటు ఇతర శాఖల అధికారులకు తెలియపరచడం జరిగిందని తెలిపారు.

# బాలల ఆనంద వేదికకు మరమ్మత్తులు.

కడియం



మండల కేంద్రమైన కడియం గ్రామంలో పశువుల హాస్పిటల్ పక్కన ఉన్న  పశు వులబాలల ఆనంద వేదికను బాలల ఆడుకునేందుకు పార్కును ఏర్పాటు చేశారు.శ్రీరామదాస్ సేవర్ బోర్డ్ వారు నిధులు సమకూర్చడంతో, బాధ్యత సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరజాల బాబు పర్యవేక్షణలో ఈ పార్కు నిర్మించారు. ఈ బాలల ఆనంద వేదికకు స్థానికులే కాకుండా మండలంలోని ఇతర గ్రామాల వారు తమ పిల్లలను ఈ పార్కు వద్ద అడుకోవడానికి తీసుకువచ్చేవారు.అయితే సరదాగా కాసేపు పిల్లలను పార్కు తీసుకువెళ్లి ఆనందంగా గడుపుదామని వెళ్ళే తల్లిదండ్రులు ఈ పార్కు చూసి నిరాశగా వెనుతురుగుతున్నారు. ఈ పార్కుపై గిరిజాల బాబు మాట్లాడుతూ పంచాయతీ వారు పట్టించుకోకపోవడంతో పార్కు ఆవరణ వ్యర్థ పదార్థాలతో దర్శనమిస్తుందని, ఆట పరికరాలు పాడైపోయిన కారణంగా బాలలు రావట్లేదని తన దృష్టికి వచ్చింది అన్నారు. గురువారం సుబ్బారాయుడు షష్టి సందర్భంగా మండలంలో వివిధ గ్రామాల నుండి పార్కింగ్ బాలలు వస్తారన్నారు. అందువల్ల రామదాస పేపర్ మిల్లు యాజమాన్యంతో  మాట్లాడి పార్కులోని సౌకర్యాలను పునరుద్దిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు  పున్నమిరాజు వీర్రాజు సర్కార్ భాష,కుక్కిరాల  వెంకటేశ్వరరావు, కడియం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్‌కు సహకరిస్తున్న వైద్యులకు సత్కారం




కావలి,

రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ లో చికిత్స పొందుతున్న చిన్నారులకు కావలి పట్టణంలోని ప్రముఖ వైద్యులు  స్వచ్ఛందంగా, ఉచితంగా సేవలు అందిస్తున్నారని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం తలసేమియా డే కేర్ సెంటర్ లో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ పి శివప్రసాద్, డాక్టర్ వి గోపి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, గత సంవత్సరం నవంబర్ నెలలో శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను ప్రారంభించారని, అప్పటినుండి ప్రతీ మంగళ, శుక్రవారాలలో తలసేమియా బాధిత చిన్నారులకు  అవసరమైన ఉదర పరీక్షలు కావలి పట్టణానికి చెందిన వైద్యులు డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ వి గోపి, డాక్టర్ ప్రవీణ్ తదితరులు ఉచితంగా చేస్తున్నారని, ఆ పరీక్షలలో కాలేయం, ప్లీహం పనితీరు తెలుసుకుని తగు చికిత్స అందించవచ్చని ఆయన వివరించారు.  ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పి శ్రీధర్ ప్రధాన వైద్యాధికారిగా, డాక్టర్ యస్ మనోహర్ బాబు వైద్యాధికారిగా, డాక్టర్ రమ్య, డాక్టర్ షాజియా వైద్యాసేవలను పర్యవేక్షస్తూ సహకరిస్తున్నారని పేర్కొన్నారు. వారికి రెడ్ క్రాస్ మరియు తలసేమియా బాధిత చిన్నారుల పక్షాన ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం సదరు వైద్యుల చేతుల మీదుగా రక్తమార్పిడి చేయించుకుంటున్న చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం, అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కార్యదర్శి బియస్ ప్రసాద్, టీం సేవియర్స్ సభ్యుడు కనమర్లపూడి భార్గవ్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు

# రైతు సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం.. - ఎమ్మెల్యే గోరంట్ల.

కడియం



రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. కడియం మండలం కడియం గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాల సందర్భంగా మంగళవారం రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2 విడతల్లో 46.86 లక్షల రైతు కుటుంబాలకు రూ.6310 కోట్లు అందజేశామని తెలిపారు. ఒక్కొక్కరికి రూ.14 వేలు ఇచ్చామని సూపర్ సిక్స్ హామీలలో ప్రతి హామీని అమల్లోకి తెచ్చామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోనే వారి ఖాతాలలో సొమ్మును జమ చేయడం కూటమి ప్రభుత్వంకే సాధ్యమైందని పేర్కొన్నారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌పై సబ్సిడీ కల్పిస్తున్నదని ఆయన తెలిపారు. అధికంగా రసాయనాలు వాడకుండా ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం వల్ల ఆరోగ్యకరమైన పంటలు లభిస్తాయని చెప్పారు. డ్రోన్ల వినియోగం, యాంత్రికరణ, భూసార పరీక్షలు వంటి ఆధునాతన పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. అలానే రైతులకు ఏరువాక కిట్లను పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ యాప్‌లో రైతుల వివరాలను నమోదు చేశారు.కార్యక్రమంలో ఎం.పి.పి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, సొసైటీ చైర్మన్ వెలుగుబంటి నాని, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, సర్పంచ్ అన్నందేవుల  చంటి  తదితర కూటమి నాయకులు  తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, ఎంపీడీవో రమేష్, జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎం.శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నేడే మూడు మండలాల్లో  ఎమ్మెల్యే పర్యటన

కందుకూరు,



కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం పర్యటన వివరములు ఎలా ఉన్నాయి.గుడ్లూరు మండలం గుండ్లపాలెం గ్రామంలో ఉదయం 9 గంటలకు నూతనంగా నిర్మిస్తున్న శివాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు వలేటివారిపాలెం మండలం చుండి గ్రామంలో ఉదయం 10 గంటలకు మోడల్ స్కూల్ నందు బాలికల వసతి గృహము పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు లింగసముద్రం మండలం తిమ్మారెడ్డిపాలెంలో ఉదయం 11:30 గంటలకు మోడల్ స్కూల్ నందు బాలికల వసతిగృహం పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని కందుకూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి తెలియజేశారు.

విజేత





# మళ్లీ మత్తులోకి దించిన చికిరీ

'లోఫర్' బ్యూటీ దిశా పటానీ అన్ లిమిటెడ్ గ్లామర్ ట్రీట్ ఎప్పుడూ యూత్ లో ట్రెండ్ గా మారుతుంది. దిశాకు సోషల్ మీడియా సహా ఇంటర్నెట్ లో అసాధారణ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. ఇన్ స్టా, ఎక్స్ ఖాతాలు సహా చాలా వేదికలపై దిశా పటానీ ఫోటోగ్రాఫ్స్ , వీడియోలు నిరంతరం ట్రెండింగ్ లో ఉన్నాయి. ఇక దిశాను ఇన్ స్టాలో దాదాపు 63లక్షల మంది అనుసరిస్తున్నారు. వీళ్లందరి కోసం దిశా నిరంతర ఫోటోట్రీట్ సిద్ధంగా ఉంటుంది. ఇటీవల కెల్విన్ క్లెయిన్ బ్రాండ్ కి సంబంధించిన అన్ని రకాల ఉత్పత్తులను దిశా ప్రచారం చేస్తోంది. సీకే బ్రాండ్ లేటెస్ట్ వెర్షన్ వాచ్ లను కూడా మార్కెట్లోకి దించుతూ దిశాతో ప్రచారం చేయించుకుంది. ఇక దిశా ఎప్పటిలాగే మైండ్ బ్లాక్ చేసే ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. ఇటీవల వరుసగా బాడీ హగ్గింగ్ డిజైనర్ దుస్తులతో గుబులు పుట్టిస్తోంది. ఈ సిరీస్ లో ఇప్పుడు ఒక కొత్త ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. తాజాగా ఈ బ్యూటీ క్రిస్టల్స్, మిర్రర్ అల్లికలతో అందమైన డిజైనర్ ఫ్రాక్ ని ధరించి రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. బంగారు రంగు బాడీ హగ్గింగ్ ఫ్రాక్ నెవ్వర్ బిఫోర్ ట్రీట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. బ్యాక్ లెస్ .. షోల్డర్ లెస్ ఎలివేషన్ తో ఈ డిజైనర్ ఫ్రాక్ ని తీర్చిదిద్దిన విధానం, మిర్రర్ వర్క్ ప్రతిదీ సంథింగ్ స్పెషల్ గా కుదిరాయి అనడంలో సందేహం లేదు. నటిగా కెరీర్ మ్యాటర్ కి వస్తే, టాలీవుడ్ లో లోఫర్ చిత్రంలో నటించిన దిశా పటానీ, ఆ తర్వాత ఎంఎస్ ధోని బయోపిక్ లో నటించింది. కానీ హిందీ చిత్రసీమలోనే ఎక్కువ సినిమాలకు సంతకాలు చేసింది. కానీ అక్కడా ఆశించిన విజయాలు దక్కలేదు. గడిచిన రెండేళ్లలో సౌత్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. ప్రభాస్ సరసన కల్కి చిత్రంలోను కీలక పాత్రను పోషించింది. సూర్య కంగువ లోను దిశా ఓ ఆసక్తికర పాత్రలో కనిపించింది. అయితే లోఫర్ నుంచి కల్కి 2898 ఏడి వరకూ దిశా ప్రయాణంలో ఆశించినన్ని విజయాలు లేవు. అయినా ఈ బ్యూటీ కి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. దీనికి తోడు నిరంతరం సోషల్ మీడియా క్వీన్ గా హృదయాలను ఏలుతూనే ఉంది. సినిమాలతో ఆదాయం ఎలా ఉన్నా సోషల్ మీడియా యాడ్స్, ఇతర వాణిజ్య ప్రకటనలు, ఫ్యాషన్ ఈవెంట్లతోను అదనంగా ఆర్జిస్తోంది

# గుడ్ బ్యాడ్ అగ్లీ' కాంబో రిపీట్..

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ అభిమానులకు దర్శకుడు అధిక్ రవిచంద్రన్ శుభవార్తను అందించారు. ఈ ఏడాది వీరిద్దరి కలయికలో వచ్చిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమా కలెక్షన్ల వర్షం కురిపించింది. ఈ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత అజిత్‌తో మరో సినిమా చేయనున్నట్లు అధిక్ రవిచంద్రన్ అధికారికంగా ప్రకటించారు. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.



అజిత్‌తో చేయబోయే తదుపరి చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. "ప్రస్తుతం లొకేషన్ల ఎంపిక జరుగుతోంది. అంతా అనుకున్నట్లు జరిగితే ఫిబ్రవరి చివరి నాటికి షూటింగ్ ప్రారంభించే అవకాశం ఉంది," అని ఆయన స్పష్టం చేశారు. దీంతో ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ తెరపైకి రానుండటంతో అభిమానుల్లో అంచనాలు పెరిగాయి. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఇతర వివరాలు వెల్లడికానున్నాయి.

## 28న నెట్‌ఫ్లిక్స్‌లో మాస్ జాతర రిలీజ్

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 75వ చిత్రం 'మాస్ జాతర'. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా కనిపించిన ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహించాడు. అక్టోబరు 31న ప్రీమియర్స్ తో వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. కానీ ప్రీమియర్ షో నుండే ఈ సినిమా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. రొటీన్ రెగ్యులర్ కథ, బోరింగ్ స్క్రీన్ ప్లేతో ఆడియెన్స్ కు విసుగుతెప్పించాడు దర్శకుడు. రాజేంద్ర ప్రసాద్ క్రింజ్ కామెడి నవ్వుతెప్పించకపోగా విసిగించింది. కనీసం మినిమం వసూళ్లు కూడా రాబట్టలేక రవితేజ కెరీర్ లో మరో డిజాస్టర్ గా మిగిలింది. రిలీజ్ కు ముందే మాస్ జాతర డిజిటల్ రైట్స్ ను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. థియేటర్ లో ఫ్లాప్ అయినా ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురాబోతుంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ తీసుకువస్తుంది నెట్ ఫ్లిక్స్. థియేటర్ లో రిలిజ్ అయిన 28 రోజుల తర్వాత మాస్ జాతర ను స్ట్రీమింగ్ చేస్తుంది నెట్ ఫ్లిక్స్.




# రాజాసాబ్ పాటకు భారీగా వ్యూస్..లైక్స్

## -మూవీపై నిర్మాతల్లో పెరిగిన విశ్వాసం

ప్రభాస్ హీరోగా పాన్ ఇండియా సినిమా ది రాజా సాబ్ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది కల్కితో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ సినిమాపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23 విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా,ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335.4ఐ లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100ఐ లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది. ఇది ప్రభాస్ క్రేజ్‌కి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పాట విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని విమల్



థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్‌కు భారీగా అభిమానులు హాజరై మాస్ సెలబ్రేషన్స్ చేశారు.

ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో 'ది రాజా సాబ్'పై అంచనాలు మరింతగా పెరిగాయి. త్వరలో రానున్న ట్రైలర్, మిగతా పాటలు ఎలా ఉండబోతున్నాయి, సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా ఎంతటి మాస్ స్టార్మ్ సృష్టించబోతుందో అనే ఆసక్తి పెరుగుతోంది.

# ఆస్కార్ బరిలో 'మహావతార్ నరసింహ' చిత్రం

**-ఆస్కార్స్ 2026 ఉత్తమ యానిమేటెడ్ చిత్రాల జాబితాలో 'మహావతార్ నరసింహ'**

**-హాలీవుడ్ బ్లాక్‌బస్టర్లు 'జూటోపియా 2', 'కే పాప్ డెమన్ హంటర్స్'తో పోటీ**

**-భారతీయ పురాణాలకు హాలీవుడ్ స్థాయి విజువల్స్ జోడించి రూపకల్పన**

**-దర్శకుడు అశ్విన్ కుమార్‌కు ఇదే తొలి చిత్రం**

**-భారతీయ యానిమేషన్ రంగానికి దక్కిన అరుదైన గౌరవం**




భారతీయ యానిమేషన్ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తూ, విజువల్ వండర్‌గా తెరకెక్కిన 'మహావతార్ నరసింహ' చిత్రం అంతర్జాతీయ వేదికపై సత్తా చాటింది. ప్రతిష్ఠాత్మక 98వ అకాడమీ అవార్డుల (ఆస్కార్స్ 2026) బరిలో ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీకి అర్హత సాధించిన చిత్రాల జాబితాలో చోటు దక్కించుకుంది. దర్శకుడు అశ్విన్ కుమార్ రూపొందించిన ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్న 35 మేటి చిత్రాలతో పాటు ఈ అరుదైన గౌరవాన్ని అందుకుంది. భారతీయ పురాణ గాథలకు హాలీవుడ్ స్థాయి సాంకేతికతను జోడించి, క్లీమ్ ప్రొడక్షన్స్ నిర్మించి, హొంబలే ఫిల్మ్స్ సమర్పించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ బరిలో నిలవడం భారతీయ సినిమాకు, ముఖ్యంగా యానిమేషన్ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. ఈ రేసులో 'మహావతార్ నరసింహ'.. డిస్నీ వారి 'జూటోపియా 2', 'కే పాప్ డెమన్ హంటర్స్', జపాన్‌కు చెందిన 'డెమన్ స్లేయర్: కిమెత్సు నో యాబా – ఇన్ఫినిటీ కాజిల్', 'స్కార్లెట్' వంటి ప్రపంచ ప్రఖ్యాత యానిమేషన్ చిత్రాలతో పోటీపడనుంది.

'మహావతార్ నరసింహ' దర్శకుడు అశ్విన్ కుమార్‌కు ఇది తొలి చిత్రం కావడం విశేషం. చిన్నతనం నుంచి హాలీవుడ్ యాక్షన్ చిత్రాలు, జపనీస్ యానిమే సిరీస్‌లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని ఆయన తెలిపారు. ది హాలీవుడ్ రిపోర్టర్‌తో మాట్లాడుతూ, "'టెర్మినేటర్', 'జురాసిక్ పార్క్', 'అవతార్' వంటి హాలీవుడ్ చిత్రాలు, అలాగే మహాభారతం వంటి మన పురాణ గాథలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆ స్ఫూర్తితోనే భారతీయ కథను అంతర్జాతీయ స్థాయిలో చెప్పాలనుకున్నాను. నేను యానిమేలకు పెద్ద అభిమానిని. నా బాల్య స్మృతులు, నేను చూసిన సినిమాల ప్రభావమే ఈ చిత్రం" అని వివరించారు.

98వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవం 2026 మార్చి 15న జరగనుంది. ఈ కార్యక్రమం ఏబీసీ ఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా 35 చిత్రాలు పోటీ పడుతున్న ఈ కేటగిరీలో భారతీయ చిత్రం షార్ట్‌లిస్ట్ కావడం ఒక చారిత్రక మైలురాయి. ప్రస్తుతం ఈ చిత్రం ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో వీక్షకుల కోసం అందుబాటులో ఉంది. ఈ అద్భుతమైన విజయం భవిష్యత్తులో మరిన్ని భారతీయ యానిమేషన్ చిత్రాలకు అంతర్జాతీయ ద్వారాలు తెరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు

# విమర్శలపై స్పందించి క్లారిటీ ఇచ్చిన సోనాలి



ఒకప్పుడు హీరోయిన్ గా రాణించిన సోనాలి బింద్రే గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. టాలీవుడ్ స్టార్ హీరోలు చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు లాంటి వారితో నటించి మెప్పించిన సోనాలి మధ్యలో ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఇండస్ట్రీకి దూరమయ్యారు. 2018లో సోనాలి క్యాన్సర్ బారిన పడటంతో ట్రీట్‌మెంట్ కోసమని సినిమాల నుంచి గ్యాప్ తీసుకున్నారు. మెటాస్టాటిక్ క్యాన్సర్ బారిన పడిన సోనాలి ఎంతో ధైర్యంగా ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుని దాన్నుంచి బయటపడ్డారు. క్యాన్సర్ తో పోరాడి గెలిచిన సోనాలి అప్పట్నుంచి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎంతో మందిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. అందులో భాగంగానే సోనాలి రీసెంట్ గా చేసిన కామెంట్స్ ఇప్పుడు తనను విమర్శలకు గురయ్యేలా చేసింది. వివాదానికి దారి తీసిన సోనాలి కామెంట్స్ తాను క్యాన్సర్ నుంచి బయటపడేందుకు ప్రకృతి వైద్యం ఎంతో ఉపయోగపడిందని చెప్పి ట్రోలింగ్ కు గురయ్యారు సోనాలి. ఈ కామెంట్స్ ను కొందరు డాక్టర్లు తప్పుబట్టడంతో అవి వివాదానికి దారితీశాయి. ఈ విమర్శలపై స్పందిస్తూ తాజాగా సోనాలి ఎక్స్ లో క్లారిటీ ఇచ్చారు. ఆ పోస్ట్ లో సోనాలి, తానెప్పుడూ డాక్టర్ని అని చెప్పలేదని, తానేమీ మోసగత్తెని కాదని, కానీ క్యాన్సర్ తో నరకం అనుభవించానని ఆమె చెప్పారు. తప్పుగా అర్థం చేసుకోవద్దు క్యాన్సర్ వల్ల వచ్చే భయం, నొప్పి, బాధ అన్నీ తెలుసు కాబట్టే అందరికీ చెప్పానని, క్యాన్సర్ లో ఎన్నో రకాలుంటాయని, అన్ని క్యాన్సర్లకు ఒకే లాంటి లక్షణాలుండవని, అలానే అన్ని క్యాన్సర్లకు ఒకే ట్రీట్‌మెంట్ ఉందని ఆమె పేర్కొన్నారు. తాను కేవలం తన ఎక్స్‌పీరియెన్స్ ను మాత్రమే షేర్ చేసుకున్నానని, తాను చెప్పినవి అందరూ పాటించమని ఎప్పుడూ చెప్పలేదని, ప్రతీ వ్యక్తి తమకు సురక్షితమైన విధానాలనే పంచుకోవాలని కోరుకుంటున్నానని, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకోవద్దని, తాను కేవలం తన బాధను మాత్రమే చెప్పానని, అందరినీ ప్రకృతి వైద్యం తీసుకోమని తాను చెప్పలేదని క్లారిటీ ఇవ్వడంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది